www.tlm4all.com

# తెలుగు వ్యాకరణం తెలుసుకొందాం...

## ప్రాధమిక స్థాయి [ 1 – 5 తరగతులు ]



రూపొందించినది

మనోహర్ నాయుడు. పి

యస్.జి.టి.

చిత్తూరు జిల్లా.

www.tlm4all.com

# ముందుమాట

పాఠ్యపుస్తకంలో ఉన్న వ్యాకరణ కృత్యాలు, భావనలు అవగాహన పరచడానికి బాగా దోహదపడుతున్నాయి. అవగాహన అయిన భావనలు ఎక్కువ రోజులు గుర్తు పెట్టుకోవడానికి కొన్ని అదనపు కృత్యాలు అవసరమవుతున్నాయని భావించి పాఠ్యపుస్తకంలో ఉన్న కృత్యాలతో పాటు అదనపు కృత్యాలను వర్క్ బుక్ రూపంలో పొందుపరచడం జరిగింది.

ప్రాథమిక స్థాయిలో వ్యాకరణాంశాలను అర్థవంతంగా నేర్చుకొనుటకు, నేర్చుకొన్నవి అభ్యాసంచేయుటకు ఈ పుస్తకం ఉపయోగపడుతుందని బావిస్తున్నాను.

ఇట్లు


పి. మనోహర్

## విషయసూచిక


| విషయం | పుట సంఖ్య |
|---|---|
| అచ్చులు , హల్లులు | 3 – 4 |
| ద్విత్వాలు, సంయుక్తాక్షరాలు | 7 – 8 |
| భాషాభాగాలు (నామవాచకం, సర్వనామం, క్రియ, విశేషణం, అవ్యయం) | 9 – 20 |
| విరామ చిహ్నాలు (ఫుల్ స్టాప్, కామ, ప్రశ్నార్థకం, ఆశ్చర్యార్థకం) | 21 – 29 |
| కాలాలు (భూత, వర్తమాన, భవిష్యత్ కాలాలు) | 30 – 32 |
| క్రియా రహిత, క్రియా సహిత వాక్యాలు | 34 |
| సమాపక, అసమాపక క్రియలు | 35 – 36 |
| సామాన్య, సంశ్లిష్ట, సంయుక్త వాక్యాలు | 37 – 40 |
| కర్త-కర్మ-క్రియ | 41 – 43 |
| విభక్తులు | 44 |

www.tlm4all.com






www.tlm4all.com

❖ **"అక్షరం"** అంటే పలికే ధ్వనికి ఏర్పరచుకొన్న గుర్తు.

❖ ఈ అక్షరాలన్నింటినీ ఒకటిగా చేర్చి "**వర్ణమాల**" అంటున్నాం.

**వర్ణమాల**

| | |
|---|---|
| అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ఎ ఏ ఐ ఒ ఓ ఔ | అచ్చులు ( అ – ఔ ) |
| క ఖ గ ఘ ఙ చ ఛ జ ఝ ఞ ట ఠ డ ఢ ణ త థ ద ధ న ప ఫ బ భ మ య ర ల ళ వ శ ష స హ | హల్లులు ( క – హ ) |

**వర్ణమాలలో**

➢ వర్ణమాలలో "అ" నుంచి "ఔ" వరకు గల అక్షరాలను "**అచ్చులు**" అంటారు.

*"ఋూ"- ప్రస్తుతం వాడుకలో లేదు.

➢ వర్ణమాలలో "క" నుంచి "హ" వరకు గల అక్షరాలను "**హల్లులు**" అంటారు.

*"క్ష"- సంయుక్త అక్షర పదం.

❖ కొన్ని అక్షరాలు కలిస్తే **"పదాలు"** ఏర్పడుతాయి.

❖ కొన్ని పదాలతో "**వాక్యం**" ఏర్పడుతుంది.

ఉదా: - " అమల మంచి బాలిక " ..... ఇది ఒక వాక్యం.

" అమల " ..... ఇది ఒక పదం. ఇందులో | అ | | మ | | ల | అక్షరాలు ఉన్నాయి.

➢ వర్ణమాలలో "అ" నుంచి "ఔ" వరకు గల అక్షరాలను "**అచ్చులు**" అంటారు.

➢ వర్ణమాలలో "క" నుంచి "హ" వరకు గల అక్షరాలను "**హల్లులు**" అంటారు.

# అచ్చులు



➢ వర్ణమాలలో "అ" నుంచి "ఔ" వరకు గల అక్షరాలను "అచ్చులు" అంటారు.

| అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ఎ ఏ ఐ ఒ ఓ ఔ |
|---|

అ) కింది పదాలలో అచ్చులతో మొదలయ్యే పదాలకు ⬭ చుట్టండి.

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| ఒక | అర | గద | ఆట | జడ | కల | బలపం | ఉడత | శంఖం | ఎలుక |
| రమ | ఈగ | మర | తల | ఓడ | వల | ఔషదం | కడవ | పలక | గడప |

➢ అచ్చులలో పొట్టిగా పలికే వాటిని "హ్రస్వాలు" అంటారు.

| అ ఇ ఉ ఎ ఒ |
|---|

➢ అచ్చులలో దీర్ఘం తీసి పలికే వాటిని "దీర్ఘాలు" అంటారు.

| ఆ ఈ ఊ ఏ ఓ |
|---|

**కింది పదాలు చదవండి.**

| | | |
|---|---|---|
| అటక | – | ఆట |
| ఇల | – | ఈల |
| ఉష | – | ఊడ |
| ఎకరం | – | ఏతం |
| ఒకటి | – | ఓడ |

అ) కింది పదాలలో హ్రస్వాలతో మొదలయ్యే పదాలకు ⬭ చుట్టండి.

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| అర | ఆట | ఇల | ఈక | ఉడత | ఊట | ఎడమ | ఏతం | అటక | ఆపద |
| ఈత | ఈనె | ఒక | ఓడ | ఓటు | అరటి | ఓపిక | ఊరు | ఉడత | ఒర |

ఆ) కింది పదాలలో దీర్ఘాలతో మొదలయ్యే పదాలకు ⬭ చుట్టండి.

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| అర | ఆట | ఇల | ఈక | ఉడత | ఊట | ఎడమ | ఏతం | అటక | ఆపద |
| ఈత | ఈనె | ఒక | ఓడ | ఓటు | అరటి | ఓపిక | ఊరు | ఉడత | ఒర |

ఇ) హ్రస్వాలు, దీర్ఘాలతో మొదలయ్యే పదాలను పట్టికలో రాయండి.

| హ్రస్వాలు | హ్రస్వపదాలు | దీర్ఘాలు | దీర్ఘ పదాలు |
|---|---|---|---|
| అ | అరక | ఆ | ఆవు |
| ఇ | | ఈ | |
| ఉ | | ఊ | |
| ఎ | | ఏ | |
| ఒ | | ఓ | |

| హ్రస్వాలు | హ్రస్వపదాలు | దీర్ఘాలు | దీర్ఘ పదాలు |
|---|---|---|---|
| అ | | ఆ | |
| ఇ | | ఈ | |
| ఉ | | ఊ | |
| ఎ | | ఏ | |
| ఒ | | ఓ | |

# హల్లులు

➢ వర్ణమాలలో "క" నుంచి "హ" వరకు గల అక్షరాలను "**హల్లులు**" అంటారు.

| | | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| క | ఖ | గ | ఘ | ఙ | చ | ఛ | జ | ఝ | ఞ | ట | ఠ | డ | ఢ | ణ | త | థ |
| ద | ధ | న | ప | ఫ | బ | భ | మ | య | ర | ల | ళ | వ | శ | ష | స | హ |

అ) కింది పదాలలో హల్లులతో మొదలయ్యే పదాలకు ⬭ చుట్టండి.

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| కల | అర | గద | ఆట | జడ | కథ | బలపం | ఉడత | శంఖం | ఎలుక |
| రమ | ఈగ | మర | తల | ఓడ | వల | ఔషధం | కడవ | పలక | గడప |

➢ "క, గ, జ, ట, త, ద, డ, ప, బ"

వంటి అక్షరాలను తేలికగా పలుకుతాం.

ఇలా పలికే వాటిని "**అల్పప్రాణాక్షరాలు**" అంటారు.

క, గ, జ, ట, త, ద, డ, ప, బ

➢ "ఖ, ఘ, ఛ, ఝ, ఠ, ఢ, థ, ధ, ఫ, భ"

వంటి అక్షరాలను ఒత్తిగా పలుకుతాం.

ఇలా పలికే వాటిని "**మహాప్రాణాక్షరాలు**" అంటారు.

"ఖ, ఘ, ఛ, ఝ, ఠ, ఢ, థ, ధ, ఫ, భ"

**కింది పదాలు చదవండి.**

| | | |
|---|---|---|
| కలం | - | ఖరం |
| గడప | - | ఘటం |
| చలం | - | పింఛం |
| జలం | - | ఝషం |
| కటకట | - | కంఠం |
| డమరు | - | ఢంకా |
| తబల | - | కథ |
| దయ | - | ధర |
| పలక | - | ఫలం |
| బరమ | - | భజన |

అ) కింది పదాలు చదవండి. పట్టికలో కోరిన విధంగా రాయండి.

| పదాలు | అల్పప్రాణాక్షర పదాలు | మహాప్రాణాక్షర పదాలు |
|---|---|---|
| కడవ, గడప, ఫలం, బయట, తబల,<br>ఢంకా, ఖరం, ఛత్రం, గజము, జలం,<br>ఫలితం, భజన, ఘటం, తలగడ, పలక<br>ఝషం, పాఠశాల, టమాట, తబల, దండ,<br>ధనం, పనస, బండ, జలజ, పథకం,<br>ఢమరు, కలప, కమఠం, గరిటె, భయం. | | |

- కేవలం వర్ణమాలలోని అక్షరాలతో మాత్రమే ఏర్పడిన పదాలను " **సరళపదాలు**" అంటారు.

  ఉదా:- కడవ, చరక, జడ, పనస, వడ, అవతల, ఫలం, భవనం ....

- వర్ణమాలలోని అక్షరాలతోపాటు ఏదైనా గుణింత అక్షరం ఉన్న పదాలను "**గుణింతపదాలు**" అంటారు.

  ఉదా:- కడుపు, గునపం, ఆకుకూరలు, పిలక, ఆవు ....

- వర్ణమాల, గుణింతంలోని అక్షరాలతోపాటు ఏదైనా ఒత్తు అక్షరం ఉన్న పదాలను "**ఒత్తు పదాలు**" అంటారు.

  ఉదా:- కప్ప, పాలపిట్ట, అమ్మమాట, చక్రం, స్వాతంత్రం ....

అ) కింది పదాలలో సరళ పదాలకు ⬭ చుట్టండి.

తలగడ, కాపురం, కాటుక, కడుపు, వాలు, ఝుషం, పాఠశాల, టమాట, అటుకులు,
పథకం, ఢమరు, కరువు, అలుపు, గరిటె, అనసూయ, భయం ఢంకా, ఖరం,
పురుగు, గజము, పావురం, కడుపు, గునపం, ఆకుకూరలు, పిలక, అవతల, ఫలం.

ఆ) కింది పదాలలో గుణింత పదాలకు ⬭ చుట్టండి.

కల, వారు, గద, పాలు, జడ, కథ, బలపం, కడుగు, కేరింత, ఎలుక,
పాము, ఈగ, గడువు, తల, శరీరం, వల, ఔషదం , కిరీటం, కైక, చైను, కౌరవులు,
పలక, గడప, కిటికి, కూరలు, బరమ, పూలు, మడక, కృప, మర, గెలుపు, లత .

ఇ) కింది పదాలు చదవండి. పట్టికలో కోరిన విధంగా రాయండి.

| పదాలు | సరళ పదాలు | గుణింత పదాలు |
|---|---|---|
| కడవ, గూడు, ఫలం, బరువు, తవుడు, ఢంకా, తమలపాకు ,ఖరం, పురుగు, గజము, పావురం, పుంజు, భజన, ఘటం, తలగడ, కాపురం, కాటుక, కడుపు, వాలు,ఝుషం, పాఠశాల, టమాట, అటుకులు, దండ, ధనం, మునగ, బండ, యూరియా, పథకం, ఢమరు, కరువు, అలుపు, గరటి, అనసూయ, భయం. | | |

- గమనిక:- మనం చెప్పిన ప్రతి పాఠంలోనూ సరళపదాలు, గుణింతపదాలను గుర్తించి రాయమనాలి.

ఈ) కింది పదాలు చదవండి. పట్టికలో కోరిన విధంగా రాయండి.

| పదాలు | సరళ పదాలు | ఒత్తుపదాలు | గుణింత పదాలు |
|---|---|---|---|
| కడవ, గూడు, అట్ట, బరువు, తవుడు, ఢంకా,<br>తమలపాకు, ఖరం, కర్ర, గజము, పావురం, పుంజు,<br>భజన, పిల్లి, తలగడ, కాపురం, కాటుక, నక్షత్రం,<br>వాలు, ఝషం, పాఠశాల, టమాట, బండ, అవ్వ,<br>కొవ్వొత్తి, ధనం, మునగ, యూరియా, పథకం, అగ్గి,<br>ఢమరు, అన్న, అలుపు, గరటి, అమ్మ, భయం. | | | |

ఉ) కింది పదాలలో 2 అక్షరపదాలకు చుట్టండి.

తలగడ, బాలు, కాటుక, కడుపు, వాలు, ఝషం, పాఠశాల, టమాట, పాట,
పథకం, ఢమరు, కరువు, అలుపు, గరటి, పిల్లి, భయం ఢంకా, ఖరం, అమ్మ,
పురుగు, గజము, రాణి, కడుపు, గునపం, కొయ్య, పిలక, కర్ర, ఫలం, తల్లి, అల.

ఊ) కింది పదాలలో 3 అక్షరపదాలకు చుట్టండి.

కల, వారు, గద, పాపాలు, జడ, కథ, బలపం, కడుగు, కేరింత, ఎలుక,
పాము, ఈగలు, గడువు, తల, శరీరం, వల, ఔషదం , కిరీటం, కైక, చైను, అద్దము,
పలక, గడప, కిటికి, కూరలు, బరమ, పూలు, మడక, కృప, మర, గెలుపు, లత .

ఎ) కింది పదాలు చదవండి. పట్టికలో కోరిన విధంగా రాయండి.

| పదాలు | 2 అక్షర పదాలు | 3 అక్షర పదాలు |
|---|---|---|
| కడవ, గూడు, ఫలం, బరువు, తవుడు, ఢంకా,<br>ఖరం, పురుగు, గజము, పావురం, పుంజు,<br>భజన, ఘటం, కాపురం, కాటుక, కడుపు, వాలు,<br>ఝషం, టమాట, దండ, ధనం, మునగ, బండ,<br>యూరియా, పథకం, ఢమరు, కరువు, అలుపు,<br>గరటి, భయం, కవిత, బాలు, పావని, రాము. | | |

*గమనిక:- మనం చెప్పిన ప్రతి పాఠంలోనూ 2 అక్షరపదాలు, 3 అక్షరపదాలను గుర్తించి రాయమనాలి

| 2 అక్షర పదాలు | 3 అక్షర పదాలు |
|---|---|
| | |

# ద్విత్వాలు

➢ ఒక హల్లుకు అదే ఒత్తుగా చేరితే వాటిని "**ద్విత్వాలు**" లేదా "**ద్విరుక్తాలు**" అంటారు.

కింది పదాలు చదవండి. వాటిలో ఒత్తు ఉన్న అక్షరాలకు ⬭ చుట్టండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| కప్ప | చక్కని చుక్క, | పాలబుగ్గ, | రచ్చబండ, | పూలసజ్జ, | కొత్తదుత్త, |
| పాలపిట్ట, | బుర్రమీసం, | అమ్మమాట, | రొయ్యలు, | కొయ్యగుర్రం, | అద్దం, |
| అవ్వ, | సన్నబియ్యం, | పప్పుకూర, | డబ్బులు, | పిల్లిపిల్ల, | బస్సు. |

⬭ ఉన్న అక్షరాలను కింద రాయండి.

ఉదా:-

| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ప్ప | | | | | | | | | | | |
| | | | | | | | | | | | |

★ పై అక్షరాలలో ప్రతి హల్లుకు అదే ఒత్తుగా ఉంది. కావున వాటిని "**ద్విత్వాలు**" లేదా "**ద్విరుక్తాలు**" అంటారు. ద్విత్వాలు ఉన్న పదాలను "**ద్విత్వాక్షర పదాలు**" అంటారు.

అ) కింది పదాలలో ద్విత్వాక్షరపదాలకు ⬭ చుట్టండి.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| పప్పు, | గూడు, | అట్ట, | బరువు, | తవుడు, | డబ్బు, | తమలపాకు, | చెట్టు, |
| కర్ర, | గజము, | పావురం, | పుట్ట, | బల్లలు, | పిల్లి, | తలగడ, | కాళ్ళు, |
| కాటుక, | నల్లి, | బస్సు, | ఝషం, | ముద్ద, | టమాట, | కొవ్వొత్తి, | అవ్వ, |
| అగ్గి, | ఢమరు, | అన్న, | అలుపు, | గరటి, | బియ్యం, | భయం | అమ్మ. |

ఆ) కింది పదాలు చదవండి. పట్టికలో కోరిన విధంగా రాయండి.

| పదాలు | సరళ పదాలు | గుణింతపదాలు | ద్విత్వాక్షర పదాలు |
|---|---|---|---|
| పనస, డబ్బు, ధనం, చెట్టు, అగ్గి, మాటలు, అన్న, కూరగాయలు, గరటి, బియ్యం, పున్నమి, కడవ, కర్ర, వాన, కౌరవులు, పుట్ట, బల్లలు,కుంతీదేవి. | | | |

★ గమనిక:- మనం చెప్పిన ప్రతి పాఠంలోనూ సరళపదాలు, గుణింతపదాలు, ద్విత్వాక్షరపదాలను గుర్తించి రాయమనాలి.

| సరళ పదాలు | గుణింతపదాలు | ద్విత్వాక్షర పదాలు |
|---|---|---|
| | | |

# సంయుక్తాక్షరాలు

ఒక హల్లుకు వేరే హల్లు ఒత్తుగా చేరితే వాటిని "**సంయుక్తాక్షరాలు**" అంటారు.

కింది పదాలు చదవండి. వాటిలో ఒత్తు ఉన్న అక్షరాలకు ⬭ చుట్టండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| చ(క్రం) | సూర్యుడు, | శక్తి, | ఖడ్గం, | ధర్మం, | మూర్ఖుడు, |
| వ్యక్తిత్వం, | సూర్యరశ్మి, | పద్యం, | కర్మ, | కృష్ణార్జునులు, | న్యాయం, |
| కర్త, | ధర్మరాజు, | అక్బర్, | మాత్రలు, | రామకృష్ణుడు, | ప్రశ్న. |

పైన ⬭ చుట్టిన అక్షరాలను కింద రాయండి.

ఉదా:-

| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| క్రం | | | | | | | | | | | |
| | | | | | | | | | | | |

★ పై అక్షరాలలో ప్రతి హల్లుకు వేరే హల్లు ఒత్తుగా ఉంది. కావున వాటిని "**సంయుక్తాక్షరాలు**" అంటారు.

అ) కింది పదాలలో సంయుక్తాక్షరపదాలకు ⬭ చుట్టండి.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| పప్పు, | సూర్యుడు, | అట్ట, | కర్మ, | ప్రశ్న, | డబ్బు, | ధర్మరాజు, | చెట్టు, |
| కర్ర, | మాత్రలు, | అక్బర్, | పుట్ట, | బల్లలు, | పిల్లి, | మధ్యలో, | కాళ్ళు, |
| పక్షులు, | నల్లి, | బస్సు, | కర్త, | ముద్ద, | టమాట, | కొవ్వొత్తి, | అవ్వ, |
| అగ్గి, | మాట్లాడు, | అన్న, | అలుపు, | గరటి, | బియ్యం, | స్నేహితుడు, | రాజ్యం. |

ఆ) కింది పదాలు చదవండి. పట్టికలో కోరిన విధంగా రాయండి.

| పదాలు | ద్విత్వ అక్షర పదాలు | సంయుక్త అక్షర పదాలు |
|---|---|---|
| పక్షులు, నల్లి, బస్సు, కర్త, ముద్ద, టమాట, కొవ్వొత్తి,అవ్వ, పప్పు, సూర్యుడు, అట్ట, కర్మ, ప్రశ్న, డబ్బు, ధర్మరాజు, చెట్టు, అగ్గి, మాట్లాడు, అన్న, అలుపు, గరటి, బియ్యం, స్నేహితుడు, రాజ్యం, కర్ర, మాత్రలు, అక్బర్, పుట్ట, బల్లలు, పిల్లి, మధ్యలో, కాళ్ళు. | | |

★ గమనిక:- మనం చెప్పిన ప్రతి పాఠంలోనూ సరళపదాలు, గుణింతపదాలు, ద్విత్వాక్షరపదాలు, సంయుక్తాక్షరపదాలను గుర్తించి రాయమనాలి.

| సరళ పదాలు | గుణింతపదాలు | ద్విత్వాక్షర పదాలు | సంయుక్తాక్షర పదాలు |
|---|---|---|---|
| | | | |

www.tlm4all.com



# భాషాభాగాలు

## నామవాచకం

పేర్లను తెలిపే పదాలు

- కమల
- హరీష్
- కావలిపల్లి
- సింహం
- బీరకాయ
- మామిడిపండు
- కోకిల
- వేపచెట్టు
- భారతదేశం
- గంగానది
- ఎవరెస్టు శిఖరం
- చందమామ
- రామాయణం
- వినాయకచవితి
- చార్మినార్
- ... మొ,,

## సర్వనామం

పేర్లకు బదులు వాడే పదాలు

- అతడు
- ఆమె
- ఇతడు
- ఈమె
- అతని
- ఇతని
- అది
- ఇది
- అవి
- వారు
- వీరు
- మీరు
- వాళ్ళు
- వీళ్ళు
- అక్కడ
- ఇక్కడ
- కొందరు
- అందరు
- మనం
- ...మొ,,

## క్రియ

పనిని గురించి తెలిపే పదాలు

- పాడుతాము
- ఆడుతాము
- చెబుతాము
- రాస్తాము
- నడుస్తాము
- చేస్తాము
- చదువుతాము
- తోముతాము
- దున్నాడు
- నడిపాడు
- వేశాడు
- నాటాడు
- తిన్నారు
- పెట్టాడు
- తీశాడు
- అమ్మాడు
- కోశాడు
- పంచారు
- తెచ్చాము
- కాల్చాము
- ... మొ,,

## విశేషణం

నామవాచకం గుణం గురించి తెలిపే పదాలు

- అందమైన
- ఎత్తైన
- పొడవైన
- పొట్టి
- ఆనందంతో
- వేగంగా
- నెమ్మదిగా
- పచ్చని
- ఎర్రని
- నీలం
- తెల్లని
- తియ్యగా
- కారంగా
- వేడిగా
- చల్లగా
- గొప్ప
- చిన్న
- పెద్ద
- సన్నని
- ...మొ,,

## అవ్యయం

లింగ, వచన, విభక్తులు లేని

- అయ్యో!,
- ఆహా!,
- ఓహో!,
- ఔరా!,
- అకటా!
- ...మొ,,

www.tlm4all.com

# నామవాచకం

**కింది పేరాలు చదవండి.**

రాజు, రఫీ, మోషె, శ్రావణి, రాధిక, సుల్తానా, తిరుపతిలో జరిగే బాలల మేళాకు వచ్చారు. వీరు నెల్లూరు, గుంటూరు, విజయనగరం, కాకినాడ, అనంతపురం ఇలా రకరకాల ప్రాంతాలనుంచి వచ్చారు. అందరూ వాళ్ళవాళ్ళ ఊళ్ళ నుంచి వచ్చేటప్పుడు రకరకాల పండ్లు తెచ్చారు. ఒకరేమో అరటి, మరొకరు బత్తాయి, సపోట అలా అందరూ రకరకాల పండ్లు తెచ్చారుఅందరూ కలసి పండ్లు తిన్నారు. వాళ్ళందరూ మంచి స్నేహితులయ్యారు.

ఈ పేరాలో గీత గీసిన పదాలను గుర్తించండి.

వాటిలో వ్యక్తుల పేర్లు, ఊళ్ళ పేర్లు, పండ్ల పేర్లు ఉన్నాయి కదా! ఇలా పేర్లను తెలిపే వాటిని "**నామవాచకాలు**" అంటారు.

**మీరిప్పుడు కింద కోరిన పేర్లు రాయండి.**

| స్నేహితుల పేర్లు | పండ్ల పేర్లు | కూరగాయల పేర్లు | ఊర్ల పేర్లు | జంతువుల పేర్లు | పక్షుల పేర్లు | |
|---|---|---|---|---|---|---|
| | | | | | | ఇలా పేర్లను తెలిపే వాటిని "**నామవాచకాలు**" అంటారు |
| | | | | | | |
| | | | | | | |
| | | | | | | |

**అ) కింది వాక్యాలు చదవండి. ఇందులో పేర్లను తెలిపే పదాలు ( నామవాచక పదాలు ) గీతతో గుర్తించండి.**

→ రహీం పండు తెచ్చాడు.
→ నేను శ్రీశైలం వెళ్ళాను.
→ నాకు వంకాయకూర అంటే ఇష్టం.
→ మా ఇంట్లో గులాబి మొక్క ఉంది.
→ మన జాతీయపక్షి నెమలి.
→ మా మామ కారు, విమానం బొమ్మలు తెచ్చాడు.
→ మాకు మామిడి తోట ఉంది.
→ జామపండు ఆరోగ్యానికి మంచిది.
→ నేను లడ్డు, జిలేబి తిన్నాను.
→ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండూ తెలుగు రాష్ట్రాలే.

**ఆ) కింది పేరాలు చదవండి. అందులో నామవాచకాలను గుర్తించి, రాయండి.**

రాము, రహీం, రాబర్ట్ తోటకు వెళ్ళారు. జామ, సపోట, అరటి పండ్లు కోశారు. మల్లి, గులాబి, చేమంతి పూలను సేకరించారు. ఇంటికి వచ్చి వనజ, వినయ్, డేవిడ్ లకు పండ్లు ఇచ్చారు. శాంతి, కరుణ లకు పూలు పంచారు.

ప్రక్క పేరాలో నామవాచకాలు: - ____________

____________ ____________ ____________

____________ ____________ ____________

____________ ____________ ____________

రమణయ్య మంచి రైతు. అతడు వరి, చెరకు, మిరప పంటలు పండిస్తాడు. రాజమ్మ అతని భార్య. జ్యోతి, జగ్గు వాళ్ళ పిల్లలు. వాళ్ళు రంగాపురంలో నివసిస్తున్నారు.

ప్రక్క పేరాలో నామవాచకాలు: - ____________

____________ ____________ ____________

____________ ____________ ____________

____________ ____________ ____________

ఆరోజు ఆదివారం. రవి, నవీన్ ఆడుకోవడానికి ఆటస్థలంకు వెళ్ళారు. ఆటస్థలంలో గౌతమీ, రహీం, జాన్, తస్లీమా, ఇతర స్నేహితులు కలసి క్రికెట్, కబడ్డీ, గోళీలాట, దాగుడుమూతలు ఆడుతున్నారు. అందరూ హాయిగా ఆటలు ఆడారు.

ప్రక్క పేరాలో నామవాచకాలు: - ______________

____________ ____________ ____________

____________ ____________ ____________

____________ ____________ ____________

ఒక రోజు రమణ, అమల, వనజ తిరుపతిలో గిరిజ ఇంటికి వెళ్ళారు. అక్కడ పనసపండు తిన్నారు. ఊయల ఊగారు. తిరుమలలో వెంకటేశ్వర స్వామిని దర్శించారు. తిరుమల లడ్డు తిన్నారు.

ప్రక్క పేరాలో నామవాచకాలు: - ______________

____________ ____________ ____________

____________ ____________ ____________

____________ ____________ ____________

ప్రవీణ్, కిరణ్ ఒకరోజు సర్కస్ కు వెళ్ళారు. అక్కడ పులి, సింహం, ఏనుగు లను చూశారు. కోతి సైకిలు తొక్కడం వారికి బాగా నచ్చింది. నెమలి పురివిప్పి అందంగా నాట్యం చేయడంను వారు అక్కడ చూశారట.

ప్రక్క పేరాలో నామవాచకాలు: - ______________

____________ ____________ ____________

____________ ____________ ____________

____________ ____________ ____________

ఒక రోజు రమణ, అమల, వనజ తిరుపతిలో గిరిజ ఇంటికి వెళ్ళారు. అక్కడ పనసపండు తిన్నారు. ఊయల ఊగారు. తిరుమలలో వెంకటేశ్వర స్వామిని దర్శించారు. తిరుమల లడ్డు తిన్నారు.

ప్రక్క పేరాలో నామవాచకాలు: - ______________

____________ ____________ ____________

____________ ____________ ____________

____________ ____________ ____________

**ఇ) కోరిన పేర్లు(నామవాచకాలను) రాయండి. వాటితో వాక్యాలు రాయండి.**

| ఇంట్లోని వారి పేర్లు | | | స్నేహితుల పేర్లు | |
|---|---|---|---|---|
| ఉదా: రామయ్య | మానాన్న పేరు రామయ్య. | | ఉదా: కవిత | కవిత బాగా ఆటలు ఆడుతుంది. |
| | | | | |
| | | | | |
| | | | | |
| | | | | |

| కూరగాయల పేర్లు | | | పండ్ల పేర్లు | |
|---|---|---|---|---|
| ఉదా: కాకరకాయ | నాకు కాకరకాయ అంటే ఇష్టంలేదు. | | ఉదా: అరటి | ప్రతిరోజూ అరటిపండు తినడం ఆరోగ్యకరం. |
| | | | | |
| | | | | |
| | | | | |
| | | | | |
| | | | | |

# సర్వనామం

కింది వాక్యాలను చదవండి. గీత గీసిన పదాలను చూడండి.

**లక్ష్మి** తెలివైన బాలిక. **ఆమె** రోజూ కథల పుస్తకాలు చదువుతుంది.

మొదటి వాక్యంలో **లక్ష్మి** నామవాచక పదంకదా! రెండవ వాక్యంలో **ఆమె** అనే పదాన్ని లక్ష్మి కి బదులుగా వాడారు. ఇలా నామవాచకాలకు బదులుగా వాడే పదాలను **"సర్వనామాలు"** అంటారు.

## అ) కింది వాక్యాలలో సర్వనామాలను గుర్తించండి. వాటి కింద గీత గీయండి.

1. ఫాతిమా చక్కగా పాడింది. ఆమెకు బహుమతి వచ్చింది.
2. వేణు, కిషోర్ ఇద్దరు స్నేహితులు. వాళ్ళు కలసిమెలసి ఉంటారు.
3. రామయ్య, కవిత, సరిత మా పక్కింటివారు. వారిది చిన్న కుటుంబం.
4. రాజు, గోపి, హరి స్నేహితులం. అందరం సినిమాకి వోయాము.
5. రామయ్య వేరుశనగ పంట వేశాడు. అది బాగా పండింది.
6. మా అన్న గోపి. అతడు మంచివాడు.
7. మా ఇంట్లో లడ్డు చేశారు. అవి తియ్యగా ఉన్నాయి.
8. మాకు పిల్లి ఉంది. దానికి రోజూ పాలు పోస్తాము.
9. ఢిల్లీ పెద్దనగరం. అక్కడ విశాలమైన రోడ్లు ఉన్నాయి.
10. ఒక పెద్ద చెరువు. దానిలో అనేక చేపలుఉన్నాయి.

## ఆ) కింది పేరా చదవండి. అందులో సర్వనామాలను గుర్తించి, రాయండి.

రామయ్యది చిన్నకుటుంబం. అతని భార్య పేరు సీత. ఆమె చాలా మంచిది. వారికి ఇద్దరు పిల్లలు. అబ్బాయి పేరు తేజ. ఇతడు కర్నూలులో చదువుతున్నాడు. అమ్మాయి పేరు పూజిత. ఈమె ఊరి బడిలో చదువుతున్నది. ఒకరోజు అందరూ కలసి తోటకు వెళ్ళారు. అక్కడ రకరకాల పండ్లు తిన్నారు. అవి చాలా తియ్యగా ఉన్నాయి.

పై పేరాలో నామవాచకాలకు బదులు వాడిన పదాలు రాయండి.

| నామవాచకం | సర్వనామం (పేరుకు బదులుగా వాడిన పదం) |
|---|---|
| ఉదా: రామయ్య | అతని |
| | |
| | |
| | |
| | |
| | |
| | |
| | |

పై పేరాలో సర్వనామాలు రాయండి.

ఉదా:- అతని, ________________, ________________,

________________, ________________,

________________, ________________.

పై పేరాలోని కింది సర్వనామాలను ఏ ఏ సందర్భాలలో వాడారో గుర్తించి పదాలతో జతపరచండి.

| | | |
|---|---|---|
| 1) | ఆమె | ఇద్దరు పిల్లలు |
| 2) | ఇతడు | చాలా తియ్యగా ఉన్నాయి |
| 3) | ఈమె | చాలా మంచిది |
| 4) | వారికి | కర్నూలులో చదువుతున్నాడు |
| 5) | అవి | ఊరి బడిలో చదువుతున్నది. |

పై పేరాలోని వాక్యాలు చదవండి. సర్వనామాలు రాయండి.

ఉదా:- అవి చాలా తియ్యగా ఉన్నాయి. జ) **అవి**

1) అందరూ కలసి తోటకు వెళ్ళారు. జ) ________

2) ఈమె ఊరి బడిలో చదువుతున్నది. జ) ________

3) ఇతను తేజ, రామయ్య కొడుకు. జ) ________

4) అక్కడ రకరకాల పండ్లు తిన్నారు. జ) ________

5) ఆమె తోటకు వెళ్ళింది. జ) ________

**ఇ) కింది పేరా చదవండి. అందులో సర్వనామాలను గుర్తించి, రాయండి.**



పావని మూడవ తరగతి చదువుతున్నది. ఈమె తెలివైన బాలిక. పావని తమ్ముడు గోపి. ఇతను చురుకైన వాడు. వారు ప్రతిరోజు బడికి వెళ్ళేవారు. బడిలో ఉపాధ్యాయుడు వాళ్ళను మెచ్చుకొనేవాడు. సాయంత్రం అందరూ కలసి ఆటలు ఆడేవారు. వీరు బాగా ఆటలు ఆడి అందరి మన్ననలు పొందాలని, గెలుపొందినవారికి బహుమతులు ఇస్తానని గురువుగారు చెప్పాడు. వారిలో కొందరు బహుమతులు గెలుచుకొన్నారు.

**పై పేరాలోని సర్వనామాలు రాయండి.**

ఉదా:- ఈమె, ______________, ______________, ______________, ______________, ______________,

______________, ______________, ______________, ______________, ______________.

**ఈ) క్రింది వాక్యాలు చదవండి. ఖాళీలను సరైన సర్వనామంతో పూరించండి.**

1) పద్మజ బజారుకు వెళ్ళింది. __________ చీర కొనింది. ( ఆమె / అతడు )
2) గోపాల్ పాఠశాలకు వెళ్ళాడు. ___________ పాఠాలు విన్నాడు. ( ఆమె / అతడు )
3) పూర్ణ, సరిత సినిమాకు వెళ్ళారు. ___________ సినిమా చూశారు. ( వారు / ఈమె )
4) పేలేరులో సర్కస్ జరుగుతూ ఉంది. __________ సింహాలు బాగున్నాయి. ( ఆమె / అందులో)
5) మాకు జామచెట్టు ఉంది. ___________ కాయలు తియ్యగా ఉంటాయి . ( ఆమె / దాని )

**ఉ) ఖాళీలను సరైన సర్వనామంతో పూరించండి.**

1) రాము కొడుకు గోపాలం. ____________ మూడవతరగతి చదువుతున్నాడు.
2) రామయ్య, సీతమ్మ భార్యాభర్తలు . ____________ రంగాపురంలో నివసిస్తున్నారు.
3) బడిలో పది మంది పిల్లలు ఉన్నారు. ___________ బాగా చదువుతున్నారు.
4) చెట్టు పైన కోతి ఉంది. __________ కొమ్మలను పట్టుకొని ఊగుతున్నది.
5) జానకి పుస్తకాలు తెచ్చింది. ___________ అలమరలో సద్దింది.

**ఊ) కింది పేరాలోని ఖాళీలను సరైన సర్వనామంతో పూరించండి.**

{ అతనికి, వారు, ఈమె, వారందరూ, అక్కడ, వాటిలోని }

గోపాలరావు విజయవాడలో నివసిస్తున్నాడు. ___________ ఇద్దరు పిల్లలు. __________ రెండు, నాలుగవ తరగతి చదువుచున్నారు. గోపాలరావు భార్య పద్మజ. __________ నర్సు. ఒకరోజు ____________ పార్కుకు వెళ్ళారు. _________ వివిధ రకాల పూలమొక్కలు ఉన్నాయి. ______________ పూలు మంచి వాసన వస్తున్నాయి. ఆ వాసనను హాయిగా పీల్చి ఆనందించారు.

**ఎ) కింది వాక్యాలలో నామవాచకానికి బదులు సరైన సర్వనామం ఉంచి వాక్యాలు రాయండి.**

ఉదా: <u>సరళ</u> తెలివైన బాలిక . **<u>ఆమె</u>** తెలివైన బాలిక.

పక్షి పిల్లలు గూటిలో ఉన్నాయి. ______________________

పిల్లి పాలు తాగుతుంది . ________________________

రాజు, రవి స్నేహితులు. ________________________

టమాట ఎర్రగా ఉంటుంది. ________________________

ఇనపపెట్టెలో డబ్బులు ఉన్నాయి________________________

# క్రియ

కింది వాక్యాలు గమనించండి.

1) తాతయ్య గుడికి వెళ్ళాడు.
2) నాన్న పొలంనుంచి వచ్చాడు.
3) రాధ పుస్తకం చదువుతూంది.
4) పిల్లలు ఆటలు ఆడుతున్నారు.
5) ఆవు గడ్డి మేస్తున్నది.
6) కిరణ్ బొమ్మ గీశాడు.

పైన గీత గీసిన పదాలు తాతయ్య, నాన్న, రాధ, పిల్లలు, ఆవు, కిరణ్ చేసిన పనిని తెలియచేస్తున్నాయి కదూ! ఇలాంటి పనిని తెలియచేసే పదాలను **"క్రియాపదాలు"** అంటారు.

**అ) కింది వాక్యాలలో పనిని తెలుపు పదాలను ( క్రియా పదాలను ) గుర్తించి రాయండి.**

ఉదా: - లత పళ్ళు తోముతున్నది జ) తోముతున్నది

రమ అన్నం తింటున్నది. ________________

దీప బడికి పోతున్నది. ________________

పాఠశాలకు సున్నం వేస్తున్నారు. ________________

రమ్య విజయవాడకు వెళ్ళింది. ________________

తాత చలిమంట వేశాడు. ________________

రాము స్నానం చేస్తున్నాడు . ________________

విక్రం తల దువ్వుకొంటున్నాడు. ________________

శివ పాఠం చదువుతున్నాడు. ________________

పిల్లలు మొక్కలు నాటుతున్నారు. ________________

ఎలుకలు దారంను కొరికేశాయి. ________________

కోకిల కూ..కూ.. అని పాడింది. ________________

**ఆ) కింది పేరా చదవండి. క్రియా పదాలను గుర్తించి రాయండి.**

రామయ్య తోటకు వెళ్ళాడు. పొలం దున్నాడు. ఎరువు వేశాడు. పాదులు చేశాడు. మామిడి మొక్కలు నాటాడు. నీరు పెట్టాడు. కలుపు తీశాడు. మొక్కలు పెరిగి పెద్దవయ్యాయి. కాయలు కాశాయి. రామయ్య కాయలు కోశాడు. సంతకు తీసుకు వెళ్ళాడు. కాయలను అమ్మాడు. డబ్బులు సంపాదించాడు. ఆడబ్బులతో ఇళ్ళు కట్టాడు. హాయిగా జీవిస్తున్నాడు.

**పై పేరాలో " క్రియ " ను తెలిపే పదాలను గుర్తించి రాయండి.**

ఉదా:- వెళ్ళాడు, ________________, ________________, ________________, ________________,

________________, ________________, ________________, ________________, ________________,

________________, ________________, ________________, ________________, ________________ .

**పై పేరాలోని కింది క్రియాపదాలను ఏ ఏ సందర్భాలలో వాడారో గుర్తించి పదాలతో జతపరచండి.**

| | |
|---|---|
| తోటకు | చేశాడు |
| పొలం | తీశాడు |
| కాయలను | కట్టాడు |
| కలుపు | కోశాడు |
| పాదులు | దున్నాడు |
| ఇళ్ళు | వెళ్ళాడు |

**పై పేరాలోని వాక్యాలు చదవండి. క్రియాపదాలు రాయండి.**

ఉదా:- రామయ్య తోటకు వెళ్ళాడు. జ) వెళ్ళాడు .

1) పొలం దున్నాడు. జ) ____________

2) ఎరువు వేశాడు. జ) ____________

3) సంతకు తీసుకు వెళ్ళాడు. జ) ____________

4) కాయలను అమ్మాడు. జ) ____________

5) నీరు పెట్టాడు. జ) ____________

6) డబ్బులు సంపాదించాడు. జ) ____________

**ఇ) కింది పదాలను చదవండి. ఖాళీలలో సరైన క్రియా పదంతో పూరించండి.**

**[ పాడారు, వెళ్ళారు, పొందారు, వెళ్ళింది, చేశారు, చేసింది ]**

పావని, పద్మ బడికి ____________. వాళ్ళు బడిలో పాటలు _____________. బహుమతులు ________________.
పావని నాట్యం ________________. సాయంత్రం ఇంటికి ________________. రాత్రి భోజనం _________________.
హాయిగా నిద్రపోయింది.

**[ తిన్నాము, తీసుకొంది, ఆడాము, మాట్లాడాడు, వచ్చాము, విన్నాము, మోగింది, చేశాము, చెప్పారు, వెళ్ళాము ]**

బడిగంట ____________. పిల్లలందరం బడిలోకి ____________. ప్రార్థన ____________. ప్రార్థనలో ప్రధానోపాధ్యాయుడు ____________. తరువాత తరగతి గదులలోకి పోయాము. తరగతి ఉపాధ్యాయురాలు హాజరు ____________. ఉపాధ్యాయులు పాఠాలు ____________. మధ్యాహ్నభోజనం ____________. పాఠాలు ____________. సాయంత్రం ఆటలు ____________.
పాఠశాల వదిలారు. హాయిగా ఇంటికి ____________.

**ఈ) కింది పేరా చదవండి. క్రింది ఖాళీలను సరైన క్రియా పదంతో పూరించండి**

నా పేరు రాము. నేను మూడవ తరగతి చదువుచున్నాను. నేను రోజు బడికి వెళతాను. బడిలో చదువుకుంటాను. పాటలు పాడతాను. జవాబులు చెబుతాను. పరీక్షలు రాస్తాను. ఆటలు ఆడతాను. బొమ్మలు గీస్తాను.

| | | | | | |
|---|---|---|---|---|---|
| మూడవతరగతి | : ______________ | పాటలు | : ______________ | ఆటలు | : ______________ |
| బడికి | : ______________ | జవాబులు | : ______________ | బొమ్మలు | : ____________ |
| బడిలో | : ______________ | పరీక్షలు | : ______________ | | |

**ఉ) క్రింది ఖాళీలను సరైన క్రియా పదాలతో నింపండి.**

| | | |
|---|---|---|
| జ్యోతి పాట ____________. | హరీష్ ఆటలు ____________. | అమ్మ బజారుకు ____________. |
| తాత కథలు ____________. | కావ్య అన్నం ____________. | నేను రేపు ఊరికి ____________. |
| దేవిడ్ సినిమా ____________. | గోపి బొమ్మలు ____________. | పావని నాట్యం ____________. |
| ప్రీతి వంట ____________. | కవిత ముగ్గులు ____________. | పాపయ్య మొక్కలు ____________. |

**ఊ) క్రింది పదాలకు క్రియా పదాలు కలిపి వాక్యాలు రాయండి.**

ఉదా: ఆటలు : నేను ఆటలు ఆడుకొన్నాను .

| | | | |
|---|---|---|---|
| పలకలో | : ______________________________. | కాళ్ళతో | : ______________________________. |
| నోటితో | : ______________________________. | చేతులతో | : ______________________________. |
| పళ్ళు | : ______________________________. | కుర్చీలో | : ______________________________. |
| పాత్రలు | : ______________________________. | పుస్తకాలలో | : ______________________________. |
| పాఠాలు | : ______________________________. | పెన్నుతో | : ______________________________. |
| గదిని | : ______________________________. | టీవీ | : ______________________________. |

# విశేషణం

కింది వాక్యాలలో గీత గీసిన పదాలను గమనించండి.

1) పాలపిట్ట అందంగా ఉంది. 2) నేను ఎర్రని గాజులు కొన్నాను. 3) వేపకాయ చేదుగా ఉంటుంది.
4)మల్లెపూలు మంచి వాసనన్నిస్తాయి. 5) నల్లని ఆవు గడ్డి మేస్తున్నది. 6) కిరణ్ చక్కని బొమ్మ గీశాడు.

పైన గీత గీసిన పదాలు అందంగా, ఎర్రని, చేదుగా, మంచి, నల్లని, చక్కని, అనేవి గుణాన్ని తెలిపేపదాలు. పాలపిట్ట, గాజులు, వేపకాయ, మల్లెపూలు, ఆవు, బొమ్మ అనేవి నామవాచక పదాలు. ఇలా నామవాచకాల గుణాలను తెలిపే పదాలను **"విశేషణాలు"** అంటారు.

**అ) కింది వాటిలో విశేషణాలు గుర్తించి రాయండి.**

ఉదా: - ఎర్రని గులాబీలు : ఎర్రని

చల్లని వెన్నెల : ___________ నల్లని జడ : ___________ ఉత్తమ ఉపాధ్యాయుడు : ___________
నల్లని జడ : ___________ తెల్లని మేఘాలు : ___________ తియ్యని పండు : ___________
అందమైన బొమ్మ: ___________ వేడి పాలు : ___________ చల్లని గాలి : ___________
పొడవైన వంతెన : ___________ చక్కని దుస్తులు: ___________ మంచి మనిషి: ___________

**ఆ) కింది వాక్యాలు చదవండి. విశేషణ పదాల కింద గీత గీయండి.**

ఏనుగు పెద్ద జంతువు. చక్కెర తియ్యగా ఉంటుంది. సీత అందమైన అమ్మాయి.
కాటుక నల్లగా ఉంటుంది. అత్తరు మంచి వాసన కలిగి ఉంది. మా అమ్మ చక్కని ముగ్గు వేసింది.
బాలుకు భయం వేసింది. షర్మిల కొత్త గౌను వేసుకొంది. మైదానం విశాలంగా ఉంది.
రైలు పొడవుగా ఉంది. పెద్ద రోడ్లు వేస్తున్నారు. రైలు ప్రయాణం హాయిగా ఉంది.
లడ్డు తియ్యగా ఉంది. కొత్త సైకిలు కొన్నాడు. నీరు చప్పగా ఉంది.
గద్ద ఎత్తున ఎగురుతుంది. కాకరకాయ చేదుగా ఉంది. నిమ్మపండు పసుపుగా ఉంది.

**ఇ) కింది వాక్యాలలో గుణాన్ని తెలిపే పదాలను ( విశేషణాలను) గుర్తించి రాయండి.**

ఆవుపాలు తెల్లగా ఉండును. ___________ రాము చురుకైన బాలుడు. ___________
ఐసు చల్లగా ఉండును. ___________ నేను పెద్ద గుమ్మడికాయ కొన్నాను. ___________
మా నాన్నకు ఎర్రని చొక్కా ఉంది. ___________ చార్మినార్ ఎత్తైన కట్టడం. ___________
సీత పొట్టి పిల్ల. ___________ రహీం సన్నగా ఉన్నాడు. ___________
వీరేశలింగం గొప్ప సంస్కర్త ___________ హరిత చక్కగా పాడుతుంది. ___________
కొండపల్లి బొమ్మలు అందమైనవి. ___________ పుస్తకాల బ్యాగు బరువుగా ఉంది. ___________
సారిక తెలివైన బాలిక. ___________ కోయిల మధురంగా పాడును. ___________
గుడ్లగూబ భయంకరమైన పక్షి ___________ రాత్రి ఉలిక్కిపడి నిద్ర లేచాను. ___________

## ఈ) కింది పేరా చదవండి. విశేషణ పదాలను గుర్తించి రాయండి.

రజిత, డేవిడ్, అంజలి, శీను అమరావతి నగరానికి వెళ్ళారు. అది చాలా అందమైన ప్రదేశం . అక్కడ ఎత్తైన రాజగోపురం ఉంది. ఇక్కడ కృష్ణానది ప్రవహిస్తూ ఉంది. అది చాలా పొడవైన నది. నది ఒడ్డున పచ్చని పొలాలు ఉన్నాయి. పొలాల్లో ఏపుగా పంటలు పండాయి. ఆ పంటలను చూసి పిల్లలు ఆనందంతో గంతులు వేశారు.

**పై పేరాలో " విశేషణాల " ను తెలిపే పదాలను గుర్తించి రాయండి.**

ఉదా:- చాలా అందమైన , ____________, ____________, ____________, ____________, ________.

**పై పేరా ఆధారంగా క్రింది విశేషణాల ను అర్థవంతమైన పదాలతో జతపరచి వాక్యాలు రాయండి.**

| | | |
|---|---|---|
| అందమైన | నది ప్రవహిస్తుంది. | ______________________ |
| ఎత్తైన | పొలాలు ఉన్నాయి. | ______________________ |
| పొడవైన | ప్రదేశం. | ______________________ |
| పచ్చని | గంతులు వేశారు. | ______________________ |
| ఆనందంతో | రాజగోపురం ఉంది. | ______________________ |

## ఉ) కింది పట్టికలోని వాటికి కోరిన విధంగా విశేషణ పదాలు రాయండి. వాటితో వాక్యాలు రాయండి.

| | రంగు | వాక్యం |
|---|---|---|
| నిమ్మపండు | పసుపుపచ్చ | నిమ్మపండు పసుపుపచ్చగా ఉంటుంది. |
| టమాట | | |
| మామిడిపండు | | |
| జామకాయ | | |
| నేరేడుపండు | | |

| | రుచి | వాక్యం |
|---|---|---|
| నిమ్మకాయ | పుల్లగా | నిమ్మకాయ పుల్లగా ఉంటుంది. |
| కాకరకాయ | | |
| మామిడిపండు | | |
| చింతపండు | | |
| వెలగకాయ | | |

## ఊ) కింది పదాలు జతపరచి, వాటితో వాక్యాలు రాయండి.

| | |
|---|---|
| ఎర్రని | పొడరు |
| తెల్లని | రక్తం |
| నీలి | చీకటి |
| నల్లని | ఆకాశం |
| పుల్లగా | బెల్లం |
| తియ్యగా | చింతకాయ |

1)______________________

2)______________________

3)______________________

4)______________________

5)______________________

6)______________________

## ఎ) కింది విశేషణ పదాలు ఉపయోగించి వాక్యాలు రాయండి.

[ తెలివైన, వేగంగా, చిక్కని, చక్కని, పొడవైన, వేడి, తెల్లని, పొడవైన, సన్నని ]

1)______________________

2)______________________

3)______________________

4)______________________

5)______________________

6)______________________

7)______________________

8)______________________

# ఏది ఏ భాషాభాగమో రాయండి

**అ) కింది పదాలను సరైన భాషాభాగంతో జతపరచండి.**

| | |
|---|---|
| నామవాచకం | చల్లగా |
| సర్వనామం | అయ్యో! |
| క్రియ | వారు |
| విశేషణం | తిన్నారు |
| అవ్యయం | రాజేష్ |

| | |
|---|---|
| నామవాచకం | చదువుతున్నాడు |
| సర్వనామం | పచ్చని |
| క్రియ | పరంధామయ్య |
| విశేషణం | ఔరా! |
| అవ్యయం | ఆమె |

**ఆ) కింది పదాలు ఏ భాషాభాగాల క్రిందికి వస్తాయో గుర్తించి పట్టికలో రాయండి.**

| | | | | | |
|---|---|---|---|---|---|
| మామిడి | వాడు | దుర్గారావు | అందంగా | రమేష్ | తియ్యని |
| జామకాయ | పుల్లని | అతడు | సావిత్రి | కొట్టింది | అది |
| ఆడుకొంటున్నారు | పల్లవి | వేడిగా | అందరం | కొందరు | ఎర్రని |

| నామవాచకం | సర్వనామం | క్రియ | విశేషణం |
|---|---|---|---|
| | | | |

**ఇ) కింది పేరాలోని భాషాభాగాలను గుర్తించి పట్టికలో రాయండి.**

కాంతమ్మ చాలా తెలివైనది. కొండయ్య బాగా పనిచేసేవాడు. ఒక రోజు అతడు మామిడిచెట్టును నరికాడు. బరువైన కొమ్మ అతని కాలు మీద పడింది. కాలు విరిగింది. ఎర్రగా రక్తం కారుతున్నది. గోపాల్ డాక్టర్ కట్టుకట్టాడు. అతను పని చేయలేకపోయాడు. కాంతమ్మ అడవికి వెళ్ళి తియ్యని పండ్లు తెచ్చి అమ్మేది. ఆ డబ్బులతో వాళ్ళు హాయిగా జీవనం గడుపుతున్నారు.

| నామవాచకం | సర్వనామం | క్రియ | విశేషణం |
|---|---|---|---|
| | | | |

రవి, రాము, గోపి, సీత మరియు వారి తల్లిదండ్రులు జంతుప్రదర్శనశాలకు వెళ్ళారు. అందులో పెద్ద నల్లని ఏనుగులు, పొడవైన మెడగల జిరాఫీలు చూశారు. అక్కడ నెమలి పురివిప్పి అందంగా నాట్యం చేయుచుండెను. అది వారికి బాగా నచ్చింది. పచ్చని చిలుకలు మామిడి, బొప్పాయి, ఆపిల్ పండ్లను తింటున్నాయి. వాటి ఎర్రని ముక్కు చూడ ముచ్చటగా ఉంది. అన్నింటిని చూసి సాయంత్రం ఇంటికి వచ్చారు.

| నామవాచకం | సర్వనామం | క్రియ | విశేషణం |
|---|---|---|---|
| | | | |

రజిత, డేవిడ్, అంజలి, శీను అమరావతి నగరానికి వెళ్ళారు. అది చాలా అందమైన ప్రదేశం . అక్కడ ఎత్తైన రాజగోపురం ఉంది. ఇక్కడ కృష్ణానది ప్రవహిస్తూ ఉంది. అది చాలా పొడవైన నది. నది ఒడ్డున పచ్చని పొలాలు ఉన్నాయి. ఆ పొలాల్లో ఏపుగా పంటలు పండాయి. అక్కడి పంటలను చూసి పిల్లలు ఆనందంతో గంతులు వేశారు.

| నామవాచకం | సర్వనామం | క్రియ | విశేషణం |
|---|---|---|---|
| | | | |

**ఈ) కింది వాక్యాలలో గీత గీసిన పదం ఏ భాషాభాగమో గుర్తించండి.**

పలక మీద బలపంతో రాస్తాము. ( నామవాచకం / క్రియ )

సీత టీ.వీ. ముందు కూర్చుంది. ( క్రియ / నామవాచకం )

చెట్లు పెంచడం మంచిది. వాటి వల్ల చాలా లాభాలు ఉన్నాయి. ( నామవాచకం / సర్వనామం )

గుమ్మడికాయ పెద్దగా ఉంది. ( విశేషణం / నామవాచకం )

గాంధీజీని జాతిపిత అని అంటారు. ( క్రియ / నామవాచకం )

చందమామ మబ్బులలో దాగిఉన్నాడు. ( క్రియ / నామవాచకం )

అందరూ రైలు దిగారు. ( నామవాచకం / సర్వనామం )

గాలిపటం ఎత్తున ఎగురుతున్నది. (క్రియ / విశేషణం )

**ఉ) కింది వాక్యాలలో గీత గీసిన పదం ఏ భాషాభాగమో రాయండి.**

ఆ రాజగోపురం **ఎత్తైనది.** ( )

రామాపురంలో **పచ్చని** పొలాలు ఉన్నాయి.( )

గంగానది **భారతదేశం**లో పొడవైన నది. ( )

ఆకాశం **నీలి** రంగులో ఉంటుంది. ( )

**సింహం** అడవిలో ఉంటుంది. ( )

నాన్న కూరగాయలు **కొన్నాడు.** ( )

**అంజలి, కవిత** ఆడుకొంటున్నారు. ( )

**దీపావళి** పండుగ వచ్చింది. ( )

**అర్చన** వయస్సు ఆరు సంవత్సరాలు. ( )

ప్రతిరోజు బడిని **శుభ్రం చేస్తాము.** ( )

కోకిల **మధురంగా** పాడుతుంది. ( )

**ఖరము** అంటే గాడిద. ( )

పూలతోటలో **రంగురంగుల** పూలు ఉన్నాయి. ( )

చేపలు నీటిలో **ఈదుతున్నాయి.** ( )

దూడ మెడలో గంట **కట్టారు.** ( )

పౌర్ణమి రోజు **తెల్లని** వెన్నెల ఉంటుంది. ( )

**అశ్వని** తండ్రి గోపాలం. ( )

పాఠశాలలో గోడలు **అందంగా** ఉన్నాయి. ( )

**పాండురంగారావు** కథలు రాస్తాడు. ( )

వారు **కష్టపడతారు.** ( )

కాకి **నల్లగా** ఉంటుంది. ( )

నాకు **తెల్లని** చొక్కా ఉంది. ( )

కారులో **తిరుపతికి** వెళ్ళాము. ( )

నక్షత్రాలు **మిలమిల** మెరుస్తున్నాయి. ( )

**విజయ** పుస్తకాలు రాస్తుంది. ( )

ఆవు **సాధు** జంతువు. ( )

**భవ్య** తెలివైన అమ్మాయి. ( )

**ఎలుగుబంటి** అడవిలో ఉంటుంది. ( )

**అతడు** బలశాలి. ( )

గాడిద బరువులను **మోస్తుంది.** ( )

మేమందరం ఆటలు **ఆడుకొంటాం.** ( )

**ఆమె** అందంగా ఉంది. ( )

**దోమల** వల్ల జ్వరం వస్తుంది. ( )

దేవునికి **పూజలు చేయాలి.** ( )

**ఊ) కింది వాక్యాలలో నామవాచకాలు, విశేషణాలు, క్రియా పదాలు రాయండి.**

ఉదా:- సుభాష్ చంద్రబోస్ ధైర్యంగా బ్రిటీష్ వారితో పోరాడాడు.

**నామవాచకాలు:**- సుభాష్ చంద్రబోస్, బ్రిటీష్ వారు **విశేషణం :** - ధైర్యంగా **క్రియ :** - పోరాడాడు.


| | | | |
|---|---|---|---|
| సీత అందమైన బొమ్మలు గీసింది. | నామవాచకం: ______________ | విశేషణం: _____________ | క్రియ: ___________ |
| రంజిత కమ్మని పాట పాడింది. | నామవాచకం: ______________ | విశేషణం: _____________ | క్రియ: ___________ |
| హారిక చక్కగా నాట్యం చేసింది | నామవాచకం: ______________ | విశేషణం: _____________ | క్రియ: ___________ |
| గౌతమి చిన్న కథ రాసింది. | నామవాచకం: ______________ | విశేషణం: _____________ | క్రియ: ___________ |
| కిరణ్ అద్భుతమైన వ్యాసం రాశాడు. | నామవాచకం: ______________ | విశేషణం: _____________ | క్రియ: ___________ |
| ప్రవళిక రంగురంగుల ముగ్గులు వేసింది. | నామవాచకం: ______________ | విశేషణం: _____________ | క్రియ: ___________ |

**ఎ) కింది నామవాచకాలు, విశేషణాలు ఉపయోగించి వాక్యాలు రాయండి.**

| నామవాచకాలు | విశేషణాలు | వాక్యాలు |
|---|---|---|
| సీతాకోకచిలుకలు | రంగు రంగుల | పూల తోటలో రంగు రంగుల సీతాకోకచిలుకలు ఉన్నాయి. |
| మబ్బులు | నల్లని | ________________________________ . |
| గౌరమ్మ | ఎర్రని | ________________________________ . |
| పెద్దయ్య | గొప్ప | ________________________________ . |
| మల్లెపువ్వు | తెల్లగా | ________________________________ . |
| మందారం | ఎర్రని | ________________________________ . |
| మర్రి చెట్టు | పెద్ద | ________________________________ . |
| పిచ్చుకలు | చిన్న | ________________________________ . |

**ఏ) కింది నామవాచకాలు, క్రియా పదాలు ఉపయోగించి వాక్యాలు రాయండి.**

| నామవాచకాలు | విశేషణాలు | వాక్యాలు |
|---|---|---|
| తాబేలు | వెళ్ళింది | తాబేలు మెల్లగా వెళ్ళింది . |
| కోతి | పిలిచింది | ________________________________ . |
| రాజేష్ | కొట్టాడు | ________________________________ . |
| రంగారావు | పట్టుకొన్నాడు | ________________________________ . |
| పార్వతమ్మ | దాచిపెట్టింది | ________________________________ . |
| ఫాతిమా | చేసింది | ________________________________ . |
| షరీఫ్ | నడిపాడు | ________________________________ . |
| కల్పన | పంచింది | ________________________________ . |
| భావన | చేసింది | ________________________________ . |


విరామ చిహ్నాలు
ఫుల్ స్టాప్
కామా
ప్రశ్నార్థక చిహ్నం
ఆశ్చర్యార్థకం
హలో! నేనే వాక్యాంత బిందువును. ప్రతి వాక్యం చివరా నేనుంటాను.
.
హలో! నేను స్వల్పవిరామచిహ్నాన్ని (,) ఇంగ్లీషులో నన్ను 'కామ' అని అంటారు.
,
హలో! నేను ప్రతి ప్రశ్న చివర, ప్రతి ప్రశ్న వాక్యం చివరా నేనుంటాను.
?
హలో! ఆశ్చర్యకరమైన వాక్యాల చివర, సంబోధన, ఆశ్చర్యం, భయం మొ,, పదాల తర్వాత నన్ను ఉపయోగిస్తారు.
!

# వాక్యాంత బిందువు(ఫుల్ స్టాప్)

కింది వాక్యాలు చదవండి.

→ మా ఊరు రామాపురం.

→ నేను రేపు ఊరికి వెళతాను.

పై వాక్యాల చివర చుక్క( . ) ఉంది. ఇలాంటి చుక్కను **"వాక్యాంత బిందువు"** అంటారు. ఈ వాక్యంత బిందువునే "ఫుల్ స్టాప్" అంటారు. వాక్యంత బిందువుంటే ఆ వాక్యం అక్కడికి పూర్తి అర్థం వస్తుందన్నమాట.

అ) కింది వానిని చదవండి. సరైన పట్టికలో రాయండి.

| కింది వానిని చదవండి. | పూర్తికాని వాక్యాలు | పూర్తి అయిన వాక్యాలు |
|---|---|---|
| రమ, లత ఇంటికి<br>రమ, లత ఇంటికి వెళ్ళింది.<br>అన్నయ్య పలకలో రాశాడు.<br>అన్నయ్య పలకలో<br>అమ్మ అన్నం పెట్టింది.<br>మా తోటలో గులాబీలు ఉన్నాయి.<br>అమ్మ అన్నం | | |
| పై వాటిలో పూర్తి అయిన వాక్యాల చివర ఏమి ఉంది? అనగా ( . ) ఫుల్ స్టాప్ పూర్తి వాక్యం చివర పెట్టాలి. | | |

ఆ) కింది వాక్యాలలో పూర్తయిన వాక్యాల(పదాల) తర్వాత [ . ] ఫుల్ స్టాప్ రాయండి.

- ✓ నిన్న చిరంజీవి
- ✓ బడిని శుభ్రం చేశాడు
- ✓ బంతి పోయింది
- ✓ అన్నం ఉడక
- ✓ బెల్లు కొట్టారు
- ✓ ఆటలు ఆడారు
- ✓ అడవిలో ఏనుగు
- ✓ కుక్కను తరిమాడు
- ✓ పలకలో రాశాడు
- ✓ ఈ రోజు వాన
- ✓ మా ఇంటిలో
- ✓ పాటలు పాడాము
- ✓ పడవలు చేశాము
- ✓ పుస్తకంలో కాగితాలు
- ✓ పంజరంలో చిలుక

ఆ) కింది వాక్యాలలో [ . ] ఫుల్ స్టాప్ సరైన చోట లేవు సరిచేసి రాయండి.

1) పిల్లలకు ఆటలు అంటే . చాలా ఇష్టం ____________________

2) బడిలో. పిల్లలు ఉన్నారు ____________________

3) మా అమ్మ ఊరికి . వెళ్ళింది ____________________

4) మన జాతీయ జెండాకు మూడు . రంగులు ఉన్నాయి ____________________

5) మేము . సినిమాకు వెళ్ళాము ____________________

6) మా . ఇంట్లో కంప్యూటర్ ఉంది ____________________

7) మల్లికి పెసరట్టు . అంటే ఇష్టం ____________________

8) ముద్దపప్పు . రుచిగా ఉంటుంది ____________________

ఇ) కింది పేరా చదవండి [ . ] ఫుల్ స్టాప్(చుక్క) సరైన చోట ఉంచి రాయండి.

గోపి మూడవ తరగతి చదువుతున్నాడు ఒకరోజు వర్షం బాగా పడింది వర్షం వల్ల దారి బురదగా ఉంది నడవడానికి చిన్నపిల్లలు ఇబ్బంది పడుతున్నారు గోపి వాళ్ళ చేతులు పట్టుకొని అందరినీ బడికి చేర్చాడు

ఈ) కింది పేరా చదవండి [ . ] ఫుల్ స్టాప్(చుక్క) సరైన చోట ఉంచి రాయండి.

అనగ అనగ ఒక అడవి అందులో ఒక పెద్ద చెట్టు ఆ చెట్టుపై ఉడత ఉంది అ చెట్టులోని కాయలు ఉడత తినేది చెట్టుపై చెంగుచెంగున ఎగిరేది ఉడత ఎగిరిఎగిరి అలసిపోయేది చెట్టు తొర్రలో నిద్రపోయేది ఇలా ఉడత హాయిగా జీవించేది

ఉ) కింది పేరా చదవండి [ . ] ఫుల్ స్టాప్(చుక్క) సరైన చోట ఉంచి రాయండి.

హరి వాళ్ళకు తోట ఉంది హరి ఆదివారం తోటకు వెళ్ళాడు తోటలో పూల మొక్కలనుంచి పూలు కోశాడు పక్కనే ఉన్న పండ్ల చెట్లు దగ్గరకు వెళ్ళాడు కొన్ని పండ్లు కోశాడు చెట్లకు నీళ్ళు పోశాడు పూలు, పండ్లు తీసుకొని ఇంటికి వచ్చాడు

ఊ) కింది పేరా చదవండి [ . ] ఫుల్ స్టాప్(చుక్క) సరైన చోట ఉంచి రాయండి.

నా పేరు హారిక మా ఊరు పీలేరు మా నాన్న పేరు రామారావు మా అమ్మ పేరు శాంతమ్మ మాది చిన్న కుటుంబం మా నాన్న వ్యవసాయం చేస్తాడు మా అమ్మ ఇంటిపని చేస్తూ మా నాన్నకు సహాయం చేస్తుంది మేము అందరం కలసి భోజనం తింటాము

ఎ) కింది పేరా చదవండి [ . ] ఫుల్ స్టాప్(చుక్క) సరైన చోట ఉంచి రాయండి.

నా పేరు కవిత సాయంత్రం బడి వదిలారు అమ్మతో మార్కెట్ కు వెళ్ళాను అమ్మ కూరగాయలు కొన్నది నేను బొమ్మలు కొనుక్కొన్నాను ఆటోలో ఇంటికి వచ్చాము ఆటోవానికి పది రూపాయలు ఇచ్చాము కూరగాయలు ఫ్రిజ్ లో పెట్టాను బొమ్మలతో ఆడుకొన్నాను

# కామా

**కింది వాక్యం చదవండి. పేర్ల మధ్య ఉన్న గుర్తును పరిశీలించండి.**

| పూజిత, రోజీ, రహీమ్, పవన్ పరుగున పాఠశాలకు వచ్చారు. |
|---|

మనం మాట్లాడేటప్పుడు స్వల్పంగా విరామం ఇచ్చే చోట / పేర్ల మధ్య / బంధాల మధ్య ( , ) స్వల్పవిరామ చిహ్నం (కామా) ఉంచుతాం.

అ) కింది వాక్యాలలో సరైన చోట [ , ] కామా ఉంచి రాయండి.

1) నాకు కోహ్లీ ధోని అంటే ఇష్టం. ________________________________.
2) మా తోటలో బంతి చేమంతి గులాబి పూలు ఉన్నాయి. ________________________________.
3) నేను క్రికెట్ కబడ్డీ ఆటలు ఆడుతాను. ________________________________.
4) మా ఇంట్లో నేను మానాన్న అమ్మ అక్కయ్య ఉన్నాము. ________________________________.
5) పాల నుండి పెరుగు మజ్జిగ వెన్న నెయ్యి వస్తాయి. ________________________________.
6) నా దగ్గర పలక బలపం పెన్ను పెన్సిల్ ఉన్నాయి. ________________________________.
7) అమల కమల విమల బడికి వెళ్ళారు. ________________________________.
8) చెట్టు పై చిలుకలు పావురాలు ఉన్నాయి. ________________________________.
9) అడవిలో ఏనుగులు పులులు సింహాలు ఉంటాయి. ________________________________.
10) నిమ్మపండు పుల్లగా పసుపు రంగులో ఉంటుంది. ________________________________.

ఆ) కింది పేరా చదవండి. [ , ] కామా గుర్తును సరైన చోట ఉంచి రాయండి.

రజని రహీమ్ కవిత మేరి మనీష తోటకు వెళ్ళారు. వాళ్ళకు ఆ తోటలో పిచ్చుకలు రామచిలుకలు కోకిలలు కనిపించాయి. వారు జామ అరటి మామిడి సపోట పండ్లను తిన్నారు. వారు తిరిగి ఇంటికి వచ్చేటప్పుడు గొర్రెలు మేకలు ఆవులను తోలుకొని వెళ్ళేవారు.

____________________________________________________________

____________________________________________________________

__________________________________________________________

ఇ) కింది పేరా చదవండి. [ , ] కామా గుర్తును సరైన చోట ఉంచి రాయండి.

భరత్ దీపావళి పండుగకు టపాకాయలు కొందామని బజారుకు వెళ్ళాడు. అక్కడ కాకరొత్తులు చిచ్చుబుడ్లు మతాబులు భూచక్రాలు టపాకాయలు రాకెట్లు కొన్నాడు. తన స్నేహితులు రాబర్ట్ ఆనంద్ అరవింద్ ఇషాన్ ప్రదీప్ లను పిలిచాడు. అందరూ కలసి టపాకాయలు కాల్చారు.

____________________________________________________________

____________________________________________________________

__________________________________________________________

అ) కింది పేరా చదవండి. [ . ] ఫుల్ స్టాప్(చుక్క) [ , ] కామా గుర్తులను సరైన చోట ఉంచి రాయండి.

మా ఇల్లు అంటే నాకు ఎంతో ఇష్టం మా ఇంట్లో అమ్మ నాన్న మా చెల్లెలు నేను ఉంటాం మా ఇంటిపక్కన ఒక తోట ఉంది అందులో మానాన్న జొన్న రాగి మిరప రకరకాల కూరగాయలు పండిస్తాడు మాతోటలో ఉడతలు చిలుకలు పిచ్చుకలు పావురాలు తిరుగుతూ ఉంటాయి వాటిని మేము చూసి తరుముతాము

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

ఆ) కింది పేరా చదవండి. [ . ] ఫుల్ స్టాప్(చుక్క) [ , ] కామా గుర్తులను సరైన చోట ఉంచి రాయండి.

అనగ అనగ కాకి కోకిల ఒకే గూటిలో స్నేహంగా ఉండేవి అవి గుడ్లు పెట్టి పిల్లల్ని చేశాయి కాకి మేతకు వెళ్ళింది కోయిల కూడా మేతకు వెళ్ళింది పెద్ద తుపాను వచ్చింది గూడు పడిపోయింది కాకికి గూడు కనబడక కావు కావు అని అరచింది కోకిల కూకూ అని పాడింది చెట్టు కింద పడివున్న పిల్లలను చూసి బాధపడ్డాయి కాకి పుల్లలు తెచ్చి మరలా గూడు కట్టింది పిల్లలను గూటిలోకి చేర్చాయి హాయిగా జీవించాయి

______________________________________________

______________________________________________

